# July 2023

## రాస్ కేవికే వారిచే కందిపంట సాగు అవగాహన



**ఈనాడు** epaper.eenadu.net

**ప్రశ్న జవాబు**

Date : 11/07/2023 EditionName : ANDHRA PRADESH ( CHITTOOR. ) PageNo : 02

**ఈనాడు** epaper.eenadu.net

## రైతేరాజు



**రేణిగుంట, న్యూస్‌టుడే:** రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు సమాధానమిచ్చారు.

**ప్రశ్న జవాబు**

**ప్రశ్న:** నానో యూరియా వాడకం గురించి తెలపండి?

- శివయ్య, ఏర్పేడు మండలం

**జవాబు:** ఇదో రకం రసాయన నైట్రోజన్ ఎరువు. పంట పోషకాల సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి నానో టెక్నాలజీని ఉపయోగించి నానో యూరియాను ఉత్పత్తి చేస్తారు. సంప్రదాయ యూరియా అవసరాన్ని 50 శాతం తగ్గిస్తుంది. పంటపై 500 మి.లీ. ప్రభావం 45 కిలోల యూరియాకు సమానం. దీని సాంకేతికత అభివృద్ధి చేయడానికి ముఖ్యకారణం నత్రజని ఎరువుల మోతాదును తగ్గించడానికి. అధిక బరువు, పెద్ద సంచులతో ప్రస్తుతం యూరియా రవాణా, నిల్వకు వెళ్లే సరకు రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రవాణా చేసేటప్పుడు కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు.

- డాక్టర్ శ్రీనివాసులు, ప్రధాన శాస్త్రవేత్త, రాస్ కేవీకే

Date : 04/07/2023 EditionName : ANDHRA PRADESH ( CHITTOOR. ) PageNo : 02

## విశాలాంధ్ర

## తిరుపతి జిల్లా





## షెడ్యూల్డ్ కులాల రైతులకు స్ప్రేయర్ల పంపిణీ

### స్ప్రేయర్ల వినియోగంపై అవగాహన



## చేతి వృత్తులపై దృష్టి సారించాలి



**ప్రజాశక్తి-రేణిగుంట:** రాస్ పొదుపు సంఘాల సభ్యులకు కుటుంబాల అభివృద్ధి.. అప్పు వినియోగంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్రీయ సేవా సమితి పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు తెలిపారు. మంగళవారం రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ కరకంబాడీలోని రాస్ కార్యాలయంలో అప్పు వినియోగంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా చేరిన సభ్యులకు పొదుపు సంఘాల పద్ధతులు.. కట్టుబాట్లు.. ఉమ్మడి బాధ్యత విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాస్ కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాసులు, వెటర్నరీ డాక్టర్ అనూష, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్ సిబ్బంది గౌతమి, ఇందుమతి, జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య పాల్గొన్నారు.

## ఆంధ్రప్రభ

## ఐసీఏఆర్ 95వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

■ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు



**రేణిగుంట జులై 15 (ప్రభ న్యూస్):** రేణిగుంట మండలంలోని కరకంబాడి సమీపంలో గల రాస్ కృషి విజ్ఞాన కేంద్రం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) 95వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు రాస్ కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు ఈ నెల 16 నుండి 18 తేదీ వరకు మూడు రోజులపాటు వ్యవసాయ సాంకేతికత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి ఎంపీ డా.ఎం. గురుమూర్తి, జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో మూడు రోజులపాటు వ్యవసాయంలో నూతన సాంకేతికతపై వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయ విధానం, చిరుధాన్య పంటల సాగు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పాడి పశువుల పోషణలో మెళకువలు, వ్యవసాయ యాంత్రీకరణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

Date: 16/07/2023, Edition: Chittoor, Page: 12
Source : https://epaper.prabhanews.com/

## The Hans India

## ICAR 95TH FOUNDATION, TECHNOLOGY DAY CELEBRATED

Speakers highlight introducing more technology for the benefit of farmers to improve production and also bring down the cost of agriculture



